

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరుకు
# కృషి జరుగుతోంది

- ❑ సంఘాలకతీతంగా అర్హులైన వారందరికి న్యాయం చేస్తాం
- ❑ సాంకేతిక సమస్యను అధిగమించేందుకు ప్రతినిధి బృందంగా రాష్ట్ర పెద్దలను కలుద్దాం
- ❑ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా


**కొత్తగూడెం మార్చి 25 నవభూమి ప్రతినిధి:** జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరికి స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని కోరుతూ బస్టాండ్ సమీపంలో జర్నలిస్టులు చేపట్టిన వంటా వార్పు నిరసన శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ జర్నలిస్టుగా పనిచేసిన కూనంనేని వారి ఇబ్బందులేంటో తెలుసని గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. సంఘాలకతీతంగా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే స్థలాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు. స్థలాల కేటాయింపులో సాంకేతిక సమస్యలుంటే ప్రతినిధిబృందంగా కూనంనేని నేతృత్వంలో ప్రతినిధి రాష్ట్ర పెద్దలకు కలిసి పరిష్కరించుకుందామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెడ్డాడు నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, కె ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి, నేరెళ్ల శ్రీనివాస్, దుర్గ, సియాద్రి నాగేశ్వర్ రావు, అజీజ్, పలువురుజర్నలిస్టులు పాల్గొన్నారు

# మునగపై మక్కువ
# చూపండి

- ❑ బోడులో పర్యటనలో రైతులతో కలెక్టర్ జితేష్ వి పాటిల్

**టేకులపల్లి మార్చి 25 నవభూమి ప్రతినిధి :** మండలంలోని బోడులో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా బోడు గ్రామపంచాయతీలో జరుగుచున్న రైతు సమ్మయ్య ఫారం పాండు పనిని పరిశీలించి, కూలీలతో పాటు సరదాగా పలుగు, పారపట్టి పనిచేశారు. పక్కనే జరుగుతున్న రహదారి నిర్మాణం పనిని పరిశీలించి, కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబం 100 రోజులు పూర్తి చేసుకోవాలని, ప్రతిరోజు ప్రతి కూలి 300 రూపాయలు కొలతల ప్రకారం పని చేసుకోవాలని, ఎక్కువ గంటలు పని చేయాలని, ఎండాకాలం దృష్ట్యా ఉదయాన్నే ఉపాధి పనులకు హాజరై, పని చేసుకోవాలని కూలీలకు తెలిపారు. రైతులు రాబోయే రోజులలో నీటి ఎద్దడి దృష్ట్యా అందరూ ఫారం పాండు నిర్మాణాలను పెద్ద ఎత్తున నిర్మించుకోవాలని, ఎక్కువ ఆదాయం వచ్చే మునగ పంటల సాగును చేపట్టాలని రైతులకు సూచించారు. ముగ్గురు రైతులు యాదగిరి, రవి, శ్రీనులు సాగు చేస్తున్న 6 ఎకరాల మునగ తోటను పరిశీలించి, రైతులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎర్రాయిగూడెం గ్రామపంచాయతీ లో ఉపాధి హామీ పథకంలో నూతనంగా నిర్మించిన, రెండు పశువుల షెడ్లను పరిశీలించి, వాటిని పశువుల కొరకు సద్వినియోగం చేసుకోవాలని రైతులను ఆదేశించారు. రైతులు, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, ఎంపీడీవో జి. రవీందర్, ఎంపీఓ గాంధీ, ఏవో అన్నపూర్ణ, ఏపీవో శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, టిఏ ఈశ్వరి, ఎఫ్ఏలు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నవభూమి

జిల్లా అనుబంధం

26 మార్చి ,2025 బుధవారం పేజిలు:6

www.epaper.navabhoomi.in




# అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే
# కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం

- ❑ ప్రజలకు ఇచ్చిన హామీలు గాలిలోనే
- ❑ మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు

**పాల్వంచ మార్చి 25 నవభూమి ప్రతినిధి:** రాష్ట్రం లో ఆదికారం చేపట్టిన 15 నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేసి, దివాలా తీయించిందని, ఎన్నికల సమయంలో ప్రజల ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫల మైందని కొత్తగూడెం మాజీ శాసన సభ్యులు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు అన్నారు. మంగళవారం పాత పాల్వంచ లోని అయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో పూర్తిగా కుంటుపడిందన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు పూర్తిగా అసంతృప్తితో ఉన్నారని, రైతు రుణమాఫీ ఒక బూటకమని, రైతు బంధు- రైతు బీమా పూర్తిగా ఫెయిల్ అయిందన్నారు. రాష్ట్రం లో పరిపాలన అస్తవ్యస్తంగా ఉందని, కాంగ్రెస్ పాలన -బి ఆర్ ఎస్ పాలన పై ప్రజలు భేరిజు వేసుకుంటున్నారన్నారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలు ఎక్కడికి పోయిందని, ఈ 6 గ్యారంటీలు అమలు చేసేదాకా బి ఆర్ ఎస్ పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. రేవంత్ రెడ్డి ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించడం లేదు.. ఒక వీధి రౌడీలా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, రైతు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని, కాంగ్రెస్ కు ఎందుకు ఓట్లు వేశామో నని ప్రజలు.మదన పడుతున్నారన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే బి ఆర్ ఎస్ సింగిల్ గా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఒకప్పుడు కెసిఆర్ హయాంలో పండుగ అంటే వారికి అనేక రకాల సహాయ సహకారాలు అందించేవారని, ఇప్పుడు రంజాన్ తోఫా ఎక్కడికి పోయిందని...? క్రిస్టియన్స్ కు నూతన వస్త్రాల పంపిణీ ఎక్కడని.....? మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ ఎక్కడ? అని ప్రశ్నిస్తున్నారన్నారు. మొన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఒక దివాలా కోరు ఇది ఒక అంకెల గారడిని, పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన బడ్జెట్ అని, రాష్ట్రంలో బీసీలకు పూర్తి అన్యాయం జరిగిందన్నారు. యాదవులకు కెసిఆర్ గొర్రెలు ఇచ్చారని, ప్రస్తుతం వారిని పట్టించుకునే నాథుడే లేడన్నారు. రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ చేతలు తక్కువని, కాంగ్రెస్ అసమర్థ విధానాల వలన తెలంగాణ ప్రభుత్వం తిరోగమన దిశలో నడుస్తుందన్నారు. వచ్చే నెల 27 న జరిగే బి ఆర్ ఎస్ సభను కనివిని ఎరుగని రీతిలో విజయవంతం చేస్తామన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం నుండి భారీగా హాజరవుతామన్నారు. ఎన్ని అవాంతారాలు ఎదురైనా చివరి రక్తం బొట్టు వరకు రాజకీయాలలో ఉంటానని, వెనుకడుగు వేసేది లేదన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ కాపు సీతామాలక్ష్మి, పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, కో-ఆపరేటివ్ బ్యాంక్ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్, మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్మూర్తి, సీనియర్ నాయకులు కనగాల బాలకృష్ణ, మల్లెల రవిచంద్ర, కొత్వాల సత్యం, దాసరి నాగేశ్వరరావు, కాల్వ ప్రకాష్, భూక్య చందునాయక్, సమ్మయ్య గౌడ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల, తెలంగాణ గిరి, ఆర్ కె, నామా నవీన్, కుంపటి శివ, భూక్య విరన్న,బి ఆర్ ఎస్ వి పట్టణ అధ్యక్షులు దుర్గాప్రసాద్, కంచర్ల రామారావు, పత్తిపాటి శ్రీను, కొండలరావు, జగ్గు తండ సేవ్య, మస్తాన్, హబీబ్, గంగుల చంద్రశేఖర్, నవభారత్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# రాముడు నడయాడిన భద్రాద్రికి కొత్త శోభ

## పోతిరెడ్డిగూడెం గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

### డిప్యూటీ జెడ్పి సీఈఓ చంద్రశేఖర్‌కి పివైఎల్ వినతి



**గుండాల మార్చి 25 నవభూమి:** పోతిరెడ్డిగూడెం గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం గుండాల మండలం పర్యటనకు వచ్చిన డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్ కి పివైఎల్ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జెడ్పి డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా కార్యదర్శి పర్శక రవి, మండల అధ్యక్షులు తాటి రమేష్ మాట్లాడుతూ పోతిరెడ్డిగూడెం గ్రామంలో సిసి రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, పునెం లక్ష్మయ్య ఇంటి నుండి బొడ్రాయి వరకు అలాగే అరెం నాగేష్ ఇంటి నుండి బొడ్రాయి వరకు ఈ రెండు సిసి రోడ్లు తక్షణమే నిర్మించాలని జెడ్పి డిప్యూటీ సీఈవో కి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పివైఎల్ నాయకులు ఇసం సుధాకర్, ఎట్టి సుధాకర్, చింత కోటేశ్వరరావు, ఎట్టి రాంబాబు, పార్టీ నాయకులు పెన్డకట్ల పెంటన్న, చింత నర్సన్న, వాగబోయిన బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆశాల అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి ప్రమాదం



**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 25 :** తెలంగాణ రాష్ట్రంలోని ఆశ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్స్ సాధన కోసం సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని ఆశాలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదమని యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకరరావు,రైతు సంఘం నాయకులు దివ్వెల వీరయ్య తీవ్రంగా ఖండించారు.తెలంగాణా రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వ ఇచ్చిన హామీలు,కార్మిక హక్కులు గుర్తు చేస్తూ ఆశా,అంగన్వాడి టీచర్స్, మధ్యాహ్నభోజన కార్మికులు ఆసంఘటిత కార్మికులు శాంతియుత నిరసన చేసేందుకు ప్రయత్నిస్తే గత వారం రోజులుగా వీరిపైఅనేక ఆంక్షలు నిర్బంధా లు విధిస్తున్నారని కార్మికుల కార్మిక సంఘం నాయకుల వామపక్ష నాయకుల ఫోన్ల నెంబర్స్ లొకేషన్స్ ద్వారా ఇంటి వద్దకెళ్లి రాత్రి సమయాలలో హౌస్ అరెస్టు చేయటం నిర్బంధించటం చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని హెచ్చరించారు.సోమవారం ఆశాలను అరెస్టు చేసిన దానికి నిరసనగా మంగళ వారం మండల పరిధిలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండల ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నండ్రు సుధారాణి,అన్ని గ్రామాల ఆశాలు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రధాని ప్రసంగాన్ని వక్రీకరించిన యూట్యూబ్ ఛానల్‌పై చర్యలు తీసుకోవాలి

**ఇబ్రహీంపట్నం, మార్చి 25 (నవభూమి ప్రతినిధి):** దేశ ప్రధాన మంత్రి ప్రసంగాన్ని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా మార్పిడి చేసి వక్రీకరించిన సౌర్స్ సంసాద్ టీవీ యూట్యూబ్ ఛానల్ పై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బిజెపి నాయకులు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో సదరు యూట్యూబ్ ఛానల్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గోదాల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్లో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బీసీ, ఎస్సీ, ఎస్టీల విషయంలో చేసిన ప్రసంగాన్ని, సోర్స్ సాండ్ టీవీ యూట్యూబ్ ఛానల్ లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి ప్రసంగాన్ని మొత్తం వక్రీకరించి వ్యతిరేక ఓడలను జోడించి సామాజిక మాధ్యమాలలో వైరల్ చేశారని ఆరోపించారు. దేశ ప్రతిష్ఠ తో పాటు ప్రధాన మంత్రి ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేశారని అన్నారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

- ఆసరా పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్



**దమ్మపేట మార్చి 25 నవభూమి:** దమ్మపేట మండలంలో అర్హులైన వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అర్హులైన అందరికి ఆసరా పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ దమ్మపేట లోని కాలనీలలో అనేక మంది నిరుపేదలకు ఉండటానికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక అనేక బాధలు పడుతున్న పట్టించుకునే నాధుడే లేడని, ఏ పార్టీ అధికారంలో ఉన్న వారి సమస్యలు పరిష్కరించడం లేదని అన్నారు. ఓట్లకు ముందు మీ సమస్యలు పరిష్కరిస్తామని ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత మొఖం సాటేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం అందరికీ డబల్ బెడ్ డ్రుమ్ ఇండ్లు స్తామని చెప్పి పది సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి ఇవ్వలేదని, మల్లారం కాలనీలో నిరు ప్రయోగంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థలాలలో పేదల వేసుకున్న గుడిసెలను దుర్మార్గంగా తొలగించారని తొలగించిన వారికి ఈనాటికీ కూడా ఇళ్ల స్థలాలు చూపించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలపై ఉన్న ప్రేమ ఏంటో అర్థం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ప్రతి నిరుపేదకు ఉండటానికి ఇల్లు నిర్మించుకోవడానికి ఇళ్ల స్థలం, అందరికీ ఇందిర ఇండ్లు,ఇస్తామని చెప్పి అధికారం లో వచ్చి 15 నెలలు అయినప్పటికీ ఎక్కడ ఏ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించిన దాఖలాలు లేవని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాటల గారడీతో కాకుండా అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు లేని వారికి స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని,అర్హులైన అందరికీ ఆసరా పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఆయన మంత్రివర్గం మాటలతోటి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని,తక్షణమే మండల రెవెన్యూ అధికారులు స్పందించి మండలంలో ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారి వద్ద నుండి స్వాధీనం చేసుకొని దమ్మపేటలో ఇళ్ల స్థలం లేని వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేనియెడల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకత్వాన ఇళ్ల స్థలాలు లేని పేదల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు పండూరి వీరబాబు, గంగాధర నాగమణి, దాసరి సుజాత, పి జగదీష్, నాగవల్లి, ఎం దుర్గాప్రసాద్, పీ ఝాన్సీ, పి శివ భారతి, కే నాగమణి తదితరులు పాల్గొన్నారు

## అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

- ఆశా వర్కర్లపై దాడి చేసిన పోలీసులను అరెస్టు చేయాలి
- ఆశా వర్కర్లకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**ములకలపల్లి మార్చి 25 నవభూమి:** రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను అణిచివేయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సెంటర్ లో ప్రధాన రహదారిపై సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ కోటి సెంటర్ లో ఆరోగ్యశాఖ కమిషనరేట్ వద్ద ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని చెప్పి ధర్నాలో పాల్గొనకుండా అడ్డుకొని ఆశా వర్కర్లపై మహిళలని చూడకుండా దాడులకు పాల్పడ్డా పోలీసులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వంలో అరెస్టులు, నిర్బంధాలు ఉండవని ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు కల్పిస్తున్నామని ప్రశ్నించే గొంతులకు స్వేచ్ఛ కల్పిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలల్లో నిజాయితీ లేదని ప్రశ్నించారు. ఆశా వర్కర్ల పై జరిగిన దాడిని ఖండించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా వ్యాధుల నివారణలో ఆశా వర్కర్లు ప్రధాన ప్రాతినిధ్యం వహిస్తున్న ఆశా వర్కర్లపై దాడిని వ్యతిరేకించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రమాణ స్వీకారం రోజు ఆయన చెప్పిన మాటలలో ప్రజా పాలన ప్రభుత్వం లో ఎలాంటి అరెస్టులు ఉండవని ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా ప్రశ్నించుకోవచ్చని చెప్పి ఆశా వర్కర్లపై దాడి చేయించడం సరైనది కాదని అన్నారు. ఆశా వర్కర్ల పై దౌర్జన్యాలు, దాడులకు పాల్పడితే సహించబోమని హెచ్చరించారు.అసెంబ్లీలో ఆశా వర్కర్ల సమస్యలపై చర్చించి ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లను కార్మికులుగా గుర్తించి వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం పిక్సిడ్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.క్వాలిటీతో కూడిన చీరలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన ఆశ వర్కర్లను బేసరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి కీసరి జయ, కొర్రి పద్మ, నల్లి సూజత, మేరీ, మీనా, రోసమ్మ, నాగమణి, కమల, జ్యోతి, జయ, శ్యామల, దీనాకుమారి, అన్నపూర్ణ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

- హాజరైన పెద్దపల్లి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి, కూకట్‌పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్‌లు



**కూకట్‌పల్లి, మార్చి 25, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజక వర్గం కూకట్ పల్లి డివిజన్ దయారు గూడలోని శ్రీ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పెద్దపల్లి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ లు పాల్గొని పూలమాల వేసి నివాళ్ళులర్పించారు. అనంతరం సింగూర్ పాండు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న షెడ్ కు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా షెడ్ ఏర్పాటుకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని వారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జలగం యువసేన నారాయణరావు



**అన్నపురెడ్డిపల్లి మార్చి 25 నవభూమి:** మండలంలోని తాటిబుచ్చనగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కోంద్రు రత్నం బాబు వివాహ వేడుకలో వధూవరులను ఆశీర్వదించిన జలగం యువసేన కార్యవర్గ అధ్యక్షులు నాని నారాయణ రావు. ఈ కార్యక్రమంలో వాడే రాంబాబు, భద్రం, కిషోర్, శివ తదితరులు పాల్గొన్నారు

## ఏటీసీ నిర్మాణ పనులు పరిశీలించిన ఆర్‌డిడి బి.సీతారాములు





**మణుగూరు మార్చి 25 నవభూమి ప్రతినిధి:** మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణ పనులను మంగళవారం ఆర్ డి డి బి సీతారాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ టి సి భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణంలో సరైన నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఏ టి సి నిర్మాణ పనుల విషయాలను గురించి సంబంధిత కాంట్రాక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని విభాగాలకు సంబంధించి నిర్మాణ పనులు వేదవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ ప్రాంత విద్యార్థులకు ఏటిసి మరింత ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఆధునిక సాంకేతిక విద్యా విధానంతో నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఐటిఓ జి.రవి, సూపరింటెడెంట్ టిఎన్ జ్యోతి రాణి, వీటివోలు జివి కృష్ణారావు, ఎం శ్రీనివాసరావు, నరసయ్య, వేణుగోపాల్, ఏటీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 28 లక్షల విలువగల చరవాణీల అందజేత

**కుత్బుల్లాపూర్ - మార్చి 25:**(నవభూమి ప్రతినిధి) విలువైన చరవాణీలను వివిధ కారణాలతో పోగొట్టుకున్న వారికి తిరిగి వాటిని రికవరీ చేసి భాదితులకు బాలనగర్ డిసిపి అందజేశారు. సైబరాబాద్ కమిషనరేట్ లోని 8 పోలీస్ స్టేషన్లు (కెపిహెచ్బి, జీడిమెట్ల, బాచుపల్లి సనత్ నగర్, కూకట్పల్లి, అల్లాపూర్ జగద్గిరిగుట్ట ,బాలానగర్) పరిధిలలో ని భాదితులకు చరవాణీలను అందజేశారు. పోగొట్టుకున్న 28లక్షల విలువ గల 126 చరవాణీలను రికవరీ చేసినట్లు బాల నగర్ డిసిపి సురేష్ కుమార్ తెలిపారు

# బెట్టింగులపై ప్రత్యేక దృష్టి

■ పోలీస్ కమిషనర్ సునీల్ దత్





**ఖమ్మం, క్రైం, నవభూమి, మార్చి 25:** ఐపీఎల్ బెట్టింగులపై ప్రత్యేక దృష్టి పెట్టి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాలో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్,పోక్సో కేసులలో చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు. సత్వర పరిష్కారం, సక్రమ విచారణ కోసం సంబంధిత దర్యాప్తు అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. బెట్టింగ్,లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘా పెంచాలని, బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం వస్తే వెంటనే దాడులు చేయాలని ఆదేశించారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్షల నుండి తప్పించుకొలేరనే భావన నేరస్తుల్లో కలిగించాలన్నారు. కేసు నమోదు నుంచి అభియోగ పత్రాలు దాఖలు వరకు ప్రతి అంశలో కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విధిగా విజబుల్ పోలీసింగ్ అమలు చేయాలని తద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. కమిషనరేట్ పరిధిలో అక్రమ రవాణా జరుగరాదని, అధికారులు సమన్వయంతో పటిష్టమైన నిఘా పెడుతూ పూర్తిగా కట్టడి చేయాలన్నారు. అదేవిధంగా తీవ్రమైన నేరాలు, పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసుల దర్యాప్తుల్లో మరింత నాణ్యత ప్రమాణాలను పాటించాలని, పెండింగ్ ఉన్న ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్స్, పోస్టుమార్టం రిపోర్ట్స్, నేరస్తుల అరెస్టు చేయని కేసులలో నేరస్తులను అరెస్టు చేసి త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి చార్జిషీట్ దఖాలు చేయాలని సూచించారు.

అలవాటుగా నేరాలు చేసే నేరస్తులపై హిస్టరీ షీట్‌లను తెరచి సరిహద్దు జిల్లాల పోలీస్‌స్టేషన్ల అధికారులతో నిరంతరం సమాచారాన్ని పంచుకుంటూ వారి కదలికలపై నిఘా ఉంచి వారి ద్వారా భవిష్యత్‌లో ఎటువంటి నేరాలు జరగకుండా నివారించాలి. నిర్మానుష్య ప్రాంతాలను అడ్డాలుగా చేసుకొని అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్ పై తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్,ట్రైనీ ఐపిఎస్ అధికారి సాయి రిత్విక్, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్, రఘు, వేంకటేశ్, సాంబరాజు, రవి, సర్వర్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటాం

■ జర్నలిస్టుల ఇండ్ల స్థలం న్యాయమైన డిమాండ్

■ వంటా వార్పు విజయవంతం

**కొత్తగూడెం మార్చి 25 నవభూమి ప్రతినిధి:** జర్నలిస్టుల న్యాయమైన కోరికను ప్రభుత్వం నెరవేర్చాలని, వారికి ఇండ్ల స్థలం ఇచ్చేదాక అండగా ఉంటామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు,సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, సీపీఐ ఎంఎల్ పార్టీ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని నాగేశ్వర్ రావు, జై భీం రావ్ భారత్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర కామేష్‌లు హామీ ఇచ్చారు. కార్పోరేట్ కంపెనీలకు నామమాత్రపు రేట్ కే ఎకరలకేకరాలు అప్పగిస్తూ , నిత్యం ప్రజా సంక్షేమం కోసం, పీడిత ప్రజల కోసం పని చేస్తూ చాలిచాలని వేతనం తో బ్రతుకులీడుస్తున్న జర్నలిస్టులు ఇండ్ల స్థలం కోసం కోట్ల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వం చెప్పడం దుర్మార్గమని అన్నారు. ఇండ్ల స్థలాలు సాధించడమే ధ్యేయంగా నిరసన కార్యక్రమాలు చేపట్టిన జర్నలిస్టులు ఎప్పుడు ఏ పిలుపునిచ్చిన తమంత వెంట నిలుస్తామని ముక్త కంఠంతో స్పష్టం చేశారు. నిరుపేదలైన జర్నలిస్టులు 200గజాల స్థలం కోసం కోట్ల రూపాయలు ఎలా చెల్లిస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్పోరేట్ సంస్థలకు ఉచితంగా ఇస్తూ , సమాజ బాగు కోసం అనునిత్యం పని చేస్తున్న వారికి ఉచితంగా కాకుండా కోట్ల రూపాయలు చెల్లించాలనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే గతంలో ఇచ్చిన జీ వో ను రద్దు చేసి నామ మాత్రపు రేట్ కి ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, అడ్వకేట్ లు మరపాక రమేష్, హరి, సంకుబాపన అనుదీప్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళి. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన నిరసన కార్యక్రమంలో భాగంగా 6వ రోజు స్థానిక బస్టాండ్ సెంటర్లో అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల ప్రతినిధులు,స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ పాత్రికేయులు పాల్గొన్నారు










## రోడ్డు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం




**టేకులపల్లి మార్చి 25 నవభూమి ప్రతినిథి:** దాసుతండ దగ్గర రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సదరు కాంట్రక్టర్ ను ఆదేశించారు. మండలంలోని బోడు గ్రామానికి వెళుతున్న కలెక్టర్ ను, గత రెండు సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని దాసుతండా, రేగుల తండా గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో మాట్లాడుతూ, రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు మధ్యలోనే అసంపూర్తిగా వదిలేశారని వాపోయారు. ఈ మార్గంలో కోయగూడెం ఓసి నుంచి వివిధ ప్రాంతాలకు బొగ్గు రవాణా ప్రతిరోజు క్రమం తప్పకుండా లారీలు, టిప్పర్లు నిరంతరం తిరుగుతుంటాయని, నిత్యం ప్రయాణాలు జరుగుతున్న రోడ్డును సైతం ఇలా మధ్యలో వదిలేయడంతో, ప్రయాణం నరకప్రాయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రోడ్డుపై ఉన్న దుమ్ము, ధూళి ఇంట్లోకి చేరి అనారోగ్యానికి గురవుతున్నామని, త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. వారం రోజుల్లో తారు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేపిస్తామని హామీ ఇచ్చారు. దాంతో గ్రామస్తులు తప్పుకున్నారు.

## నీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల నరేష్



**అన్నపురెడ్డిపల్లి మార్చి 25 నవభూమి:** వేసవి కాలం దృష్టిలో వుంచుకొని మండలంలో నీటి కొరత రాకుండా సంబధిత మంచినీటి సరఫరా శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు కోరారు. మండలంలో పలు గ్రామాల్లో గత కొద్ది రోజులు నుండి నీళ్ళు గతం కంటే తక్కువగా వస్తున్నాయని పలువురు ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు అయితే నీటి సమస్య లేదు కానీ వచ్చే నీళ్ళు కంటే తక్కువ వస్తున్నాయి. కావున రానున్న కాలంలో ఇంకా ఎండలు ఎక్కువగా వుంటాయి కావున మండలంలో అన్ని గ్రామాల్లో నీటి కొరత లేకుండా చూసి మండల ప్రజలకు నీళ్ళు అందించాలని సంబంధిత అధికారులను కోరుకుంటున్నాము. కొన్ని పంచాయతీలలో కేవలం మిషన్ భగీరథ నీళ్ల మీదనే ఆధారపడుతున్నారు రానున్న రోజుల్లో మోటర్లు, బోర్లు లేని పంచాయతీలలో బోర్ల నిర్మాణాలు చేపట్టవలసిందిగా కోరుచున్నాము. అదేవిధంగా పలు గ్రామాల్లో పదులు సంఖ్యలో చేతి పంపులు వున్న అవి పని చేయడం లేదు వెంటనే చేతి పంపులు మరమ్మత్తులు చేసి నీళ్ళు గ్రామాలకు అందించాలని కోరుకుంటున్నాము. ఒకవేళ అధికారులు స్పందించని పక్షంలో మీరు నన్ను నేరుగ సంప్రదిచండని ఆయన పేర్కొన్నారు.

## ఏమీ లేని స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన మహానీయుడు అంబేద్కర్

**కూకట్‌పల్లి, మార్చి 25, నవభూమి ప్రతినిధి:** ఏమీ లేని స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరారు. మంగళవారం దయారుగూడ అంబేద్కర్ విగ్రహ%శీ% వద్ద సింగూరు పాండు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న షెడ్డు కు ఆయన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, సంజీవ, మేకల రమేష్, మధుగౌడ్, నరసింహ, గోవిందు, అనిల్, రమణ, జ్యోతి, బండి సుధా, స్వరూప గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# తెలవారుతూనే కడగండ్ల పాలైన కూలీల బతుకులు

- బేతాళపాడు పెద వాగులో పడిన కూలీల ట్రాలీ
- ఒకరి పరిస్థితి విషమం,ఆరుగురుకి తీవ్ర గాయాలు
- బాధితులను పరామర్శించిన పలువురు నేతలు



**జూలూరుపాడు,మార్చి 25 (నవభూమి ప్రతినిధి)** మార్చి నెలలోనే ఎండలు భగ్గుమంటున్నాయి. దాంతో మధ్యాహ్నం లోపే పనులు ముగించుకొని ఇంటికి చేరాలనే తలంపు తో పెందల కడనే లేచి ఇంటి పనులు ముగించుకుని తెలతెలవారు తుండగా వ్యవసాయ పనుల కు బయలు దేరిన కూలీల జీవితాలు కండగండ్ల పాలైన సంఘటన మంగళ వారం మండలం లో జరిగింది. వివరాల లోకి వెళితే మండల పరిధిలోని బేతాళపాడు గ్రామ సమీపంలో 30 మంది కూలీలతో వెళుతున్న ట్రాలీ పెద వాగు వంతెన పై నుంచి కిందకు బోల్తా పడిన ఘటనలో 17 మందికి గాయలు అయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా వుంది.ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పది మందికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చీపురుగూడెం, ఎలకలోడ్డు గ్రామాలకు చెందిన సుమారు 30 మంది కూలీలు ఏన్కూర్ మండలం రాజుల పాలెం లో మొక్కజొన్న పొత్తులు విరిచే పనికి ట్రాలీలో మంగళవారం ఉదయం టాటా ఎ సి వాహనంలో బయలుదేరారు. బేతాలపాడు గ్రామ సమీపంలో పెద్దవాగు వంతెన దగ్గర వాహనం అదుపుతప్పి వాగులో బోల్తా పడింది.అందులో



17మందికి గాయ పడ్డారు. వీరిలో ఆరుగురు తీవ్రంగా గాయ పడినట్లు తెలుస్తోంది. శేఖర్,అజయ్, పగడయ్య, సత్యం, రమేష్, లక్ష్మణ్ లకు తీవ్రగాయలు అయ్యాయి. పలువురికి కాళ్లు చేతులు విరిగాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గ్రామస్థుల సహాయంతో 108 వాహనం ద్వారా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు.వారిలో శేఖర్ పరిస్థితి విషమంగా ఉండడం తో అతనిని మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి కి తరలించారు. వాగులో నీరు లేకపోవడం,వంతెన మొదట్లో లోతు తక్కువగా ఉన్న ప్రాంతంలో పడి పోవడంతో పెను ప్రమాదం తప్పింది.

**బాధితులను పరామర్శించిన నేతలు...**

ప్రమాద ఘటన సమాచారం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకట రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు మంగి లాల్, ఓ బి సి జిల్లా నేత అల్లాడి నరసింహారావు,వేల్పుల నరసింహారావు జిల్లా కేంద్ర వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ఓదార్చారు.బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావతు గిరిబాబు,ప్రజా పంథా మాస్ లైన్ పార్టీ నాయకులు జాటోత్ కృష్ణ,ధర్మా, తదితరులు బాధితులను పరామర్శించారు.

# రాముడు నడయాడిన భద్రాద్రికి కొత్త శోభ

- దక్షిణ అయోధ్య భద్రాద్రి అభివృద్ధికి అడుగులు
- టెంపుల్ సిటీగా భద్రాద్రి రామాలయం
- భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్
- మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో సీఎం అంగీకారం
- భూసేకరణకు 34 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం
- సీఎం రేవంత్‌కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు





**కొత్తగూడెం మార్చి 25 (జమీల్ అహ్మద్ /నవభూమి ప్రతినిధి):** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామయ్య ఆలయం నూతన శోభ సంతరించుకోనుంది. శ్రీరామనవమి సీతారామ కళ్యాణం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో కాంగ్రెస్ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి రామయ్య ఆలయ అభివృద్ధికి పూనుకుంది. భద్రాద్రి రామయ్య అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భద్రాద్రి ఆలయ భూ సేకరణ సమస్యను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి కి దృష్టికి తీసుకు వెళ్లగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూ 34 కోట్లు నిధులను విరుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రామ నవమి కి దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయి.

**అడిగిందే తడవుగా ....**

ఆదివారం రోజున ఆలయ ఈవో, పండితులు ముఖ్యమంత్రి ని కలిసి భద్రాచల సీతారామచంద్రస్వామి శ్రీరామనవమి వేడుకలకు ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల గతంలో భద్రాద్రి ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించారు. అభివృద్ధి పనులకు భూసేకరణ అడ్డంకిగా మారిందని తుమ్మల సీఎంకు వివరించారు. భూసేకరణ పనులు పూర్తి చేస్తే భద్రాద్రి ఆలయ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం ఉండదని భద్రాద్రి ఆలయం భక్తులతో మరింత శోభిల్లుతోందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మంత్రి తుమ్మల చొరవతో సీఎం రేవంత్ రెడ్డి భూసేకరణకు కావలసిన నిధులను మరుసటి రోజు విడుదల చేసి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. భద్రాద్రి ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**నవ భద్రాద్రి...**

భారతదేశానికి తలమానికంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. అనేక ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూసేకరణ సమస్యకు ఎట్టకేలకు మంత్రి తుమ్మల పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నవ భద్రాద్రి దిశగా తుమ్మల కృషి చేస్తున్నారు. భూ సేకరణ తరువాయి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. దక్షిణ అయోధ్యగా భద్రాద్రి ఆలయ కీర్తి ధ్వనించేలా అభివృద్ధి చేయనున్నారు.

**నమూనాలు సిద్ధం...**

శ్రీరామచంద్రుడి ఆలయ అభివృద్ధికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాలు, సూచనల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించాలి అని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. శరవేగంగా భూసేకరణ పనులు పూర్తిచేయాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన షాపులు, ఇల్లు షిఫ్టింగ్ చేసేలా ఆదేశాలు జారీ చేశారు. శ్రీరామనవమి వేడుకలు అనంతరం నమూనాల ప్రకారం అత్యద్భుతంగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. దీనితో రాష్ట్ర ప్రజల కల సాకారం కానుంది

# ప్రజా సమస్యలపై సీపీఎం ఇంటింటా సర్వే



ఏర్రుపాలెం, నవభూమి,మార్చి 25 : ప్రజా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లాకమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలు పరిష్కరించా లని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని మండల పరిధిలోని కంద్రిక గ్రామంలో నిర్వహించారు.కంద్రిక సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేసి గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా వీరయ్య మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు,రైతు భరోసా,పంట రుణాలు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 29న ఎండిఓ కార్యాలయం ఎదుట ఆరు గ్యారెంటీల అమలు,స్థానిక సమస్యల పరిష్కారానికి ఆందోళనలు చేపడు తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు,మండలకమిటీ సభ్యులు అంగొత్ వేంకటేశ్వర్లు,సుబ్బరెడ్డి,రాజు, మంత్రియా నాయక్,శివ తదితర్లు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల పై అక్రమ కేసులు ఎత్తివేయాలి: సిపిఎం



జూలూరుపాడు,మార్చి 25 (నవభూమి ప్రతినిధి)– కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఆశా కార్య కర్తలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఛలో అసెంబ్లీ ముట్టడిలో నిరసన కారుల పై లాఠీ ఛార్జ్ ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిఐటియు మండల నాయకులు వలమల చందర్ రావు చెప్పారు.వారి పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ మంగళ వారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశా కార్యకర్తల ధర్నా నిర్వహించారు. నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు పూనెం ఝాన్సీ మండల అధ్యక్షురాలు నీలిమ,దివిలి, శారద, వసుంధర, యేసుమణి, కళ్యాణి,వెంకటలక్ష్మి, సిఐటియు నాయకులు బొల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ముట్టడిలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు



ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 25 : ఢిల్లీలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సంసద్ ఘెరావ్ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకులు వేజెండ్ల సాయికుమార్, దేవరకొండ రాజీవ్ గాంధీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విఫల మైందని విమర్శించారు.నిరుద్యోగ యువత ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని అడిగినందుకు బిజెపి ప్రభుత్వం వారికి సంకెళ్ళ వేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అహంకార ధోరణికి వ్యతిరేకంగా తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నట్లు వారు తెలిపారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగ,ఉపాధిఅవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు

# ఆశాలపై లాఠీఛార్జిని ఖండిస్తూ నిరసన

- మహిళలైనా ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులు సిగ్గు సిగ్గు
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్





పాల్వంచ మార్చి 25 నవభూమి ప్రతినిధి: ఆశాల పై జరిగినా లాఠీ ఛార్జిని ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన, ర్యాలీ, మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డ రవి కుమార్ మాట్లాడుతూ ఆశాల సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్ హెల్త్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా సందర్భంగా ఆశాలు రాష్ట్ర వ్యాపితంగా వెళితే పోలీసులు ఆశాలను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం పై కండిస్తూ నిరసన ర్యాలీలో భాగంగా పాల్వంచ లో ర్యాలీ మానవ హారం నిర్వహించామని అన్నారు. పోలీసులు ఆశాలపై అక్రమ లాఠీ చార్జిలని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీసుల లాఠీ ఛార్జిలో గాయపడిన జయమ్మ అనే ఆశా తో పాటు చాలా మంది ఆశాల పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారంతా త్వరగా కోలుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటీ కోరుకుంటుందనన్నారు. మహిళలైన ఆశా,ల పై రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పడం సిగ్గుచేటని ఆశాలకు జరుగారనిది ఏదైనా జరిగితే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. దీనికి పోలీసు యంత్రాంగం తలవంచుకోవాలని అన్నారు. ఆశాలకు ప్రభుత్వంతో కొట్లాటడం కొత్తేమీ కాదని బెదిరింపులకు భయపడడం అసాధ్యమని వారి డిమాండ్ల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున మరో 106 రోజుల పోరాటం తలపించే రీతిలో ఉద్యమాలకు సిద్ధం అవుతారని పోలీసులనే కాదు మిలటరీ బలగాన్ని పిలిపించుకొన్న అడ్డుకోలేవని ఆశా ల ఉధృత పోరాటాన్ని తట్టుకోలేవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ కె సత్య, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఉషా, యశోదా, రమణ,సువార్త, పావని, మరియమ్మ, స్వరూప, తదితరులు పాల్గొన్నారు

# మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి నూతనంగా 7 మంది స్పెషలిస్ట్ వైద్యుల నియామకం

- పేద ప్రజల ఆశజ్యోతి ఎమ్మెల్యే పాయంకు కృతజ్ఞతలు
- మణుగూరు అధ్యక్షులు పీరినాకి నవీన్



మణుగూరు మార్చి 25 నవభూమి ప్రతినిధి: పినపాక నియోజకవర్గం కేంద్రం మణుగూరు మండలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి మరో కొత్త శోభను తీసుకువచ్చే విధంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్ల చొరవతో 7 మంది నూతన స్పెషలిస్ట్ వైద్యులను ప్రభుత్వం నియమించడం మణుగూరు ప్రజలకు శుభపరిణామం. గతంలో ఉన్న 6 మంది వైద్యులతో పాటు ఇప్పుడు మొత్తం 13 మంది వైద్యులు అందుబాటులో ఉండటంతో వైద్యసేవలు మరింత మెరుగుపడనున్నాయి. మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నియమితులైన వైద్యుల వివరాలు

నూతనంగా నియమించబడిన స్పెషలిస్ట్ వైద్యులు – 7, గైనకాలజిస్ట్ 2, అనస్థీషియాలజిస్ట్ 2, పిల్లల వైద్యుడు 1, జనరల్ ఫిజీషియన్ 1

స్కానింగ్ వైద్యుడు 1, గతంలో ఉన్న వైద్యులు 6

ఎం.బి.బి.ఎస్ వైద్యులు 5, డెంటల్ వైద్యుడు 1

మొత్తం వైద్యులు: 13. మణుగూరు ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రిని మరింత బలోపేతం చేసేందుకు తీసుకున్న ఈ నిర్ణయానికి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, గర్భిణీ స్త్రీలు, పిల్లల కోసం ప్రత్యేక వైద్యుల నియామకం ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. అత్యవసర వైద్య సేవలకు అవసరమైన అనస్థీషియాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్, స్కానింగ్ వైద్యుల సేవలు అందుబాటులోకి రావడం ప్రజలకు మరింత మేలు చేయనుంది. ఈ సందర్భంగా మణుగూరు ప్రజలు తమ తరపున శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్ల కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్

# ఐదో తరగతిలో ప్రవేశాల కోసం 26న ఫైనల్ ఎంపికలు

- ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్



పాల్వంచ మార్చి 25 నవభూమి ప్రతినిధి: 2025–26 విద్యా సంవత్సరం క్రీడా పాఠశాలలలో ఐదవ తరగతి ప్రవేశాల కొరకు ఐ టి డి ఏ భద్రాచలం పరిధిలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ఫైనల్ ఎంపికలు ఈనెల 26 నాడు బాలురకు క్రీడా పాఠశాల కిన్నెరసాని నందు, 27 న బాలికలకు క్రీడా పాఠశాల కాచనపల్లి యందు ఎంపికలు నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫైనల్ ఎంపికలకు ఎంపిక కాబడిన విద్యార్థులు అందరి తో పాటు, ఇంకా ఎవరైనా విద్యార్థులు ఉన్నట్లయితే వారు కూడా డైరెక్టుగా ఫైనల్ ఎంపికలలో పైన తెలుపబడిన బాలురకు క్రీడా పాఠశాల కిన్నెరసానిలో, బాలికలకు క్రీడా పాఠశాల కాచనపల్లిలో ఫైనల్ ఎంపికలలో పాల్గొనవచ్చునని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి మీ పిల్లలను 26ఉదయం బాలురు కిన్నెరసాని యందు, 8:30 గంటలకు రిపోర్టు చేయగలరని, బాలికలు కాచనపల్లి క్రీడాపాఠశాలలో రిపోర్ట్ చేయగలరని ఆయన అన్నారు. ఎంపికల కొరకు విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ ఫొటోస్ -02, టీ షర్ట్ –షర్ట్ వెంట తీసుకొని రావాలని, డివిజనల్ స్థాయిలో బాలురు 296 బాలికలు, 269 మొత్తం 565 మంది విద్యార్థులు పాల్గొన్నారని, విద్యార్థినీ విద్యార్థులు 1:2 రేషియో ఫైనల్ ఎంపికలో పాల్గొంటారని, ఈ విద్యార్థినీ విద్యార్థులను 9 రకాల బ్యాటరీ టెస్ట్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు లోడిగా రామారావు, కురుసం వెంకటేశ్వర్లు హెచ్ ఎం క్రీడా పాఠశాల కాచనపల్లి, ఏ ఎస్ ఓ వెంకటనారాయణ, పిడి బాలసుబ్రమణ్యం వార్డెన్ శంకర్, కోచెస్ పాల్గొంటారని ఆయన అన్నారు

## నవోదయ పరీక్ష ఫలితాల్లో ఉషోదయ విద్యార్థి ప్రతిభ



**ఏన్కూరు, నవభూమి,మార్చి 25:** ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన నవోదయ పరీక్ష ఫలితాల్లో ఏన్కూర్ లోని ఉషోదయ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న డి జస్వంత్ రామ్ అనే విద్యార్థి అత్యంత ప్రతిభను కనబరిచి నవోదయ సీటు సాధించాడు. ఇదే పాఠశాల నుండి గత సంవత్సరం సుఖ భోగి ఉదయతేజ అనే విద్యార్థి సైనిక పాఠశాలలో సీట్ సాధించడం విశేషం. దీంతో పాటు పట్టణ ప్రాంతానికి దీటుగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఉషోదయ పాఠశాల నుండి గత 20 సంవత్సరాలుగా వందల మంది విద్యార్థులను ఒకవైపు గురుకుల పాఠశాల, మరోవైపు సైనిక, నవోదయ పాఠశాలలో సీట్లు సాధించే విధంగా కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని మండల ప్రజలు అభినందిస్తున్నారు.తాజాగా సీటు సాధించిన జస్వంత్ రామ్ ను తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే వెంకటేశ్వరరావు, ఏవో నరసింహారావు ఉపాధ్యాయులు శ్యామ్, శారద, ఐశ్వర్య,తేజ,మణి రాము తదితరులు పాల్గొన్నారు.

## గూడ్స్ వాహనాలలో మానవ రవాణా అక్రమం

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**

**డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్**



**జూలురుపాడు,మార్చి 25 (నవభూమి ప్రతినిధి)-** గూడ్స్ వాహనాలలో మానవ అక్రమ రవాణా చట్ట రీత్యా నేరమని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డివిజనల్ పోలీస్ అధికారి షేక్ అబ్దుల్ రెహమాన్ ఉద్ఘాటించారు.మంగళ వారం సాధారణ తనిఖీ లలో బాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సందర్భంగా విలేకరుల తో మాట్లాడుతూ ప్రతి విషయాన్ని విజిబుల్ పోలీసింగ్ ద్వారా సమాచారం పొందుతున్నామని వాహన దారులు సీట్ బెల్ట్,హెల్మెట్ ధరించాలని,ఓవర్ లోడ్ అనుమతి లేదని మద్యం సేవించి వాహనాలు నడప వద్దని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలు,బెట్టింగ్,ఆన్ లైన్ జూదానికి పాల్పడడం నేరమని తెలిపారు. ఈ సమావేశంలో సి ఐ ఇంద్రా సేనా రెడ్డి,ఎస్సై రవి పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందుకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి రమేష్

**కూకట్‌పల్లి, మార్చి 25, నవభూమి ప్రతినిధి:** కాంగ్రెస్ నాయకుడు గిరిధర్ ఆధ్వర్యంలో రామారావు నగర్ లో మంగళవారం రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాల్వంచ త్రివేణి పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





**పాల్వంచ మార్చి 25 నవభూమి ప్రతినిధి:** స్థానిక పాల్వంచ పట్టణం లోని దమ్మపేట సెంటర్ లో గల త్రివేణి పాఠశాలలో మంగళవారం యూకేజీ, ఐదవ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలు అంబరాన్నంటాయి. పాఠశాల ప్రిన్సిపల్ జి నేతాజీ ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ విభాగపు ఉపాధ్యాయునుల సహకారం తో పాల్వంచ పట్టణ పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ కోర శ్రీ యాదవ్, ప్రైమరీ ఉపాధ్యాయుని , ఉపాధ్యాయుల సహకారం తో ప్రముఖ ఉస్మానియా యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ గుమ్మడి అనురాధ అతిథులుగా పాల్గొన్నారు. పూలమాలంకారణ చేసి పూజాదికాలు నిర్వహించి పిల్లల భవిష్యత్తు గురించి సెల్ ఫోన్ వాడకం వల్ల వచ్చే లాభనష్టాల గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు . అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ ను అందించారు. తర్వాత విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ, విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాఠశాల కిడ్స్ ఇంచార్జ్ జి కవిత క్యాంపస్ ఇంచార్జ్ సి యచ్ సురేష్, ఇతర సిబ్బంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవ పూజల్లో కొత్వాల





**పాల్వంచ మార్చి 25 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పట్టణ పరిధి లోని శ్రీనివాస కాలనీ శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో (గుట్ట) శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గుట్ట క్రింద ఉన్న దేవాలయంలో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. దేవస్థానం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ శ్రీనివాసగిరి (గుట్ట) దేవాలయం తెలంగాణా తిరుమలగా కీర్తించబడే విధంగా పేరొందన్నారు. ప్రతి సంవత్సరం వెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని తిలకించే భక్తులు విపరీతంగా పెరుగుతున్నారన్నారు. వేలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కలిగిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కొత్వాల తోపాటు మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, ప్రముఖ కాంట్రాక్టర్ కొత్తా (మెక్) వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణ, యర్రంశెట్టి మధు సుదనరావు, జరబన సీతారాంబాబు, కాంగ్రెస్ నాయకులు ఆచార్యులు, పైడిపల్లి మహేష్, గంధం నర్సింహారావు, ఉండేటి శాంతివర్ధన్, పులి సత్యనారాయణ, అజిత్ తదితరులు

## రాజీవ్ యువ వికాసం యువతకు వరం

■ **శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 25:** యువతకు స్వయం ఉపాధిని పెంచడానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని యువత ఏప్రిల్ 5వ తేదీలోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం నల్లగండ్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్ నాయకులతో కలిసి 'రాజీవ్ యువ వికాసం' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు, ఈ పథకం కోసం రూ.6వేల కోట్ల కేటాయించారని అన్నారు. ఈ పథకం కింద రూ.1 లక్ష వరకు రుణాలకు 80 శాతం సబ్సిడీ, రూ.2 లక్షల వరకు ఉన్నవారికి 70 శాతం సబ్సిడీ, రూ.3 లక్షల వరకు ఉన్న రుణాలకు 60 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలియజేశారు. ఈ పథకం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుఎస్, మైనారిటీ వర్గాల యువతకు స్వయం ఉపాధి రుణాలను అందిస్తుందని తెలిపారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించడానికి రూ.3 లక్షల వరకు ఆర్థిక సహాయం లభిస్తుందని అన్నారు